జిజ్ఞాస సంచార వాహన ప్రదర్శన

హాజీపూర్, ఆగస్టు 24 : విద్యార్థులు నూతన ఆవిష్కరణల పై జిజ్ఞాసను పెంచుకోవాలని జిల్లా సైన్స్ అధికారి మధుబాబు అన్నారు. శనివారం మండలంలోని గుడిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలలో జిజ్ఞాస సంచార వాహన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు ప్రయోగ నైపుణ్యాలను పెంపొందిం చుకొని పరిశీలనలపై దృష్టి సారించాలన్నారు.

40మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

లక్సెట్టిపేట,ఆగస్టు 24: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 40మందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి ఆపరేషన్లు చేపించినట్లు క్లబ్ సీనియర్ లయన్స్ మెంబర్ మధుసుధన్ రెడ్డి తెలిపారు. నాలుగు రోజుల క్రితం పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కంటి దవాఖానలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 150 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం చైర పర్సన్ డేగబాబు, కొత్త సురేందర్, ఎస్.నాగేందర్‌తో పాటు టెక్నిషియన్స్ ఉన్నారు.

బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శుల నియామకం

చెన్నూర్, ఆగస్టు 24 : చెన్నూర్ పట్టణంలో ఇద్దరు బీజేపీ ప్రధాన కార్యద ర్శులను నియమించినట్టు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు జాడి తిరుపతి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆదేశాల మేరకు పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శులుగా గర్రెపల్లి వెంకటనర్సయ్య, తుమ్మ శ్రీపాల్‌లను నియమించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటు కన్వీనర్ వెంకటేశ్వర్‌గౌడ్, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండపాక చారి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, నాయకులు కమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ వోలకు అవగాహన

తాండూర్, ఆగస్టు 24 : ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్ బీఎల్‌వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం నుంచి 2025 జనవరి 1 వరకు 18 ఏళ్లు నిండే వారిని ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేయాలన్నారు. అక్టోబర్ 10 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే, జాబితాలో ఫొటోల మార్పు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపడతారు అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌కుమార్, ఆర్‌ఐ అంజన్‌కుమార్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

గూడెంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి, ఆగస్టు 24 : మండలంలోని గూడెం శ్రీసత్యనారా యణస్వామి ఆలయంలో శనివారం నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, యజ్ఞా చార్యులు అభిరామచార్యులు, ముఖ్య అర్చకులు గోవర్ధన రఘు స్వామి, వేదపండితులు నారాయణశర్మ, భరత్‌శర్మ, అర్చకులు సంపత్‌స్వామి, జయస్వామి, ఆంజనేయస్వామి ఉన్నారు.

సీఎం, మంత్రులను కలిసిన ఎమ్మెల్యే

రేవంత్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 24: సీఎం రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు శనివారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. నియోజకవర్గంలోని పలు అంశాలపై వారితో చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మందమర్రి గ్రీన్‌వుడ్ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

అల్ఫోర్స్ లో ..

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 24 : మంచిర్యాల పట్టణంలోని అల్ఫోర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి హాజరయ్యారు. చిన్నపిల్లలందరు బాల కృష్ణుడు, గోపికల వేషాధారణతో ఆకర్షించారు. రాధకృష్ణులు గా చిన్నారులు సంద డి చేశారు. కోలాటం ఆడి ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రీన్‌వుడ్‌లో .

మందమర్రి ఆగస్టు 24: మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దరేగడిలో గల గ్రీన్‌వుడ్ పాఠశా ల లో శనివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, ఏఓ కుద్దూస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, ఆగస్టు 24 : కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణష్టమి వేడుక లను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటపల్లి, ఆగస్టు 24 : మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవే టు పాఠశాలలో ముందస్తు వేడుకలను నిర్వహించారు.

చెన్నూర్‌టౌన్, ఆగస్టు 24 : చెన్నూర్ పట్టణంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.

కాసిపేట, ఆగస్టు 24 : మండలంలోని ధర్మారావుపేట ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట,ఆగస్టు 24: పట్టణంలోని బ్రిలియంట్ మోడల్ స్కూ ల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. చిన్నారులు గోపిక కృష్ణుని వేశాదరణ చూపరులను ఆకట్టుకుంది.

మంచిర్యాల : అల్ఫోర్స్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు

నస్పూర్, ఆగస్టు 24 : మంచిర్యాలలోని గౌతమినగర్‌లోని ట్రినిటీ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడు కలను ఘనంగా నిర్వహించారు.

శ్రీరాంపూర్, ఆగస్టు 24 : శ్రీరాంపూర్ కాలనీ విశ్వశాంతి హై స్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ జక్కెన రమేశ్, ప్రిన్సిపాల్ జాగెదా బేగం ఆధ్వ ర్యంలో చిన్నారులచే ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.

జన్నారం, ఆగస్టు 24 : మండలంలోని కలమడుగు వివేక నంద పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను పాఠ శాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థుల చేత ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

కౌటాల, ఆగస్టు 24 : శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శని వారం మండల కేంద్రంలోని ప్రయివేటు పాఠశాలల్లో కృష్ణా ష్టమి వేడుకలను నిర్వహించారు.

జైనూర్, ఆగస్టు 24: మండల కేంద్రంలోని భారతి గ్రామర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు శ్రీకృష్ణుని గోపి కల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్లు పోలిపల్లి నరేందర్, శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌వోఆర్ చట్టం ముసాయిదాపై ప్రభుత్వానికి నివేదిస్తాం : కలెక్టర్

నస్పూర్, ఆగస్టు 24 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ వోఆర్ చట్టం ముసాయిదాపై నిపుణులు, మేధావులు, విశ్రాంత రెవెన్యూ అధికారులు అందించిన సూచనలు, సల హాలు ప్రభుత్వానికి నివేదించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో నూతన ఆర్‌వోఆర్ చట్టం ముసా యిదాపై విశ్రాంత రెవెన్యూ అధికారులు, విద్యా వేత్తలు, న్యాయవాదులు నిపుణులతో ఏర్పాటు చేసిన చర్చ కార్యక్ర మానికి అదనపు కలెక్టర్ మోతి లాల్, ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, భూసేకరణ ప్రత్యేకాధికారి చంద్రకళతో కలిసి హాజ రయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆర్‌వోఆర్ ముసా యిదా బిల్లుపై నిపుణులు అందించిన ప్రతి సలహాను సీసీఎల్ ఏకు నివేదించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కారం కోసం నూతన చట్టాన్ని రూపొం దించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నూతన చట్టం రూపకల్పనలతో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్చ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

సైబర్ వలలో యువకుడు

మొత్తం రూ. 62,700 కాజేసిన వైనం

భీమారం, ఆగస్టు 24 : సైబర్ వలలో ఓ యువకుడు మోస పోయిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ రాములు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మెండె పున్నం ఎస్‌బీఐ ఖాత నంబర్ 62231925513 నుంచి ఈ నెల 15వ తేదీన రూ. 9700తో పాటు రెండు దఫాలుగా రూ. 20వేలు కట్ కాగ ఎస్‌బీఐలో ఉన్న రూ. 49,700 మొత్తం కట్ అయినట్లు తెలిపారు. హెచ్‌డీఎఫ్ ఖాత నంబర్ 50200091864747 రూ. 13 వేలు తమ ఖాత నుంచి కట్ అయినట్లు తన ఫోన్‌కు మెసెజ్ వచ్చినట్లు తెలిపారు. ఎస్‌బీఐ బ్యాంక్‌తో పాటు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు వెళ్లి బ్యాంక్ స్టేట్ మెంట్ తీసుకోగా ప్రైవేటు బ్యాంక్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు బ్యాంకర్లు చెప్పినట్లు వారు తెలిపారు. 1930కు ఫోన్ చేసి సైబర్ ఫిర్యాదు చేసి తమ రెండు అకౌంట్ల నుంచి రూ. 62,700 ప్రైవేటు ఖాతకు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తెలిపినట్లు వారు తెలిపారు.

గుర్తింపు సంఘం ఎన్నికలకు ముందడుగు

కాగజ్‌నగర్, ఆగస్టు 24: పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఇటీవలే హైద బాద్‌లోని కమిషనర్ ఆఫ్ లేబర్ క్రిష్ణ ఆదిత్యకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇచ్చిన వినతిపత్రానికి కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు ముంద డుగు వేసి ప్రక్రియా ప్రారంభించినట్లు బీఆర్‌ఎస్ ట్రేడ్ యుని యన్ కన్వీనర్ అంబాల ఓదెలు శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. సెప్టెంబర్ 3 తేదీ లోపు రెన్యువల్ రిటర్న్స్‌తో పాటు ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఆదిలాబాద్ కార్యాలయంలో అందించాలని పత్రాలు పంపినట్లు ఆయన స్పష్టం చేశారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయవద్దు

దహెగాం, ఆగస్టు 24 : పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేయవద్దని మండల ప్రత్యేకాధికారి సజీవన్ అన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, ఏపీఎం చంద్రశేఖర్, ఏపీవో కల్పన, పంచాయితీ కార్యదర్శులు, ఈజీ ఎస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా తయారి మానుకోవాలి

భీమారం, ఆగస్టు 24 : గుడుంబా తయారును మానుకోవా లని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీరాంపూర్ సీఐ మోహన్ హెచ్చరించారు. మండలంలోని బూర్గుపల్లి గ్రామం లో కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎక్సైజ్ సిబ్బందితో పాటు పోలీస్‌లు బృందాలుగా విడిపోయి గ్రామంలో ఉన్న ఇండ్లలో సోదాలు నిర్వహించారు. నాలుగు కుటుంబాలు గుడుంబా తయారు చేస్తున్నట్లు గుర్తించి గుడుం బా తయారికి ఉపయోగించే 200 లీటర్ల బెల్లం పానకం, పది కేజీల బెల్లం, 16 లీటర్ల గుడుంబాను గుర్తించి, ఏలాంటి ధ్రువ పత్రాలు లేని 34 బైక్‌లను, రెండు ఆటోలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాములు, సంతోష్, నాగరాజు, ఎక్సైజ్ ఎస్ఐ మనీషా తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 24: పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ టౌన్ ఆటో డ్రైవర్లకు శనివారం జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా డీఎస్పీ కరుణాకర్ అవగాహన సదస్సు నిర్వహించారు. నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియామాల యొక్క ఆవశ్యకత గురించి అవగా హన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో బాగంగా డీఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనా లు నడపవద్దని, ప్రతి ఒక్క ఆటోకి సంబదించిన ఓనర్, డ్రైవర్ యొక్క వివారాలు తప్పనిసరిగా ఆభయయాప్‌లో పొందపర చాలని వాటి అవశ్యకత గురించి వివరించారు.

ఆరోపణలు చేయడం సరికాదు

రెబ్బెన లో నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రెబ్బెన, ఆగస్టు 24: అవగాహన లేని కొందరు నాయకులు రెబ్బెన పీఏసీఎస్ పాలక వర్గంపై అసత్య ఆరోపణలు చేయటం సరికాదని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, రెబ్బెన పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్ అన్నారు. రెబ్బెన మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెబ్బెన పీఏసీఎస్‌లోజరిగిన అవినీతిపై ఫిర్యాదు చేశామని, సహకార సంఘంలో అవినీతి జరిగినట్లు తేలితే ఎంతటి వారినైనా చట్టపరంగా చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్‌ఎస్ పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు, మాజీ ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, మాజీ వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు కడతల మల్లయ్య, సంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు గజ్జల సుశీల, బొమ్మినేని అహల్యాదేవి, తోట లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ జౌరొద్దీన్, మాజీ ఉపసర్పంచ్‌లు బొమ్మినేని శ్రీధర్ ఉన్నారు.

మహిళ రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలి

లక్సెట్టిపేట,ఆగస్టు 24 : మహిళల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రభంజన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శనివారం అస్సాంలో ట్యూష న్ నుంచి వస్తున్న బాలికపై జరిగిన అత్యా చారం దారుణమని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, అరుణ్, ఇర్ఫాన్, షేక్ రఫీ, మంజునాథ్ పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 35 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
Adi Abhilash Rao & Others ...Opponents
NOTICE
To,
Opponent No.2. Gadikoppula Srinivas, S/o.Venkataiah, Sdl.Operator, Rk-5 Incline, The S.C.Co.Ltd.,Srirampur, Dist:Mancherial. Q,No.KD-562, Krishna Colony, Srirampur, Dist:Mancherial.
Opponent No.3. Ranaveni Lachaiah, S/o.Mallaiah, SDL Operator, RK-5 Incline, The S.C.Co.Ltd., Srirampur, Dist:Mancherial. Q.No.KD-289, Krishna Colony, Srirampur, Dist:Mancherial.
Opponent No.4. Naspuri Kumara Swamy, S/o.Madanaiah,General Mazdoor, RK-8 Incline, The S.C.Co.Ltd., Srirampur, Dist: Mancherial. Q.No.D-248, RK-5 Colony, CCC Naspur, Dist:Mancherial.
Opponent No.7. Adi Anantha Rao, S/o.Muthaiah, General Mazdoor, RK-5 Incline, The S.C.Co.Ltd., Srirampur, Dist:Mancherial. Q.No.SA-146, (SA-148) Krishna Colony, Srirampur, Dist:Mancherial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on 25 SEP 2024 for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

కబ్జా కాకుండా చూడాలి

బెల్లంపల్లి, ఆగస్టు 24 : పట్టణంలోని సింగ రేణి కళా వేదిక పక్కన అంబేద్కర్ భవన్ కో సం కేటాయించిన స్థలం కబ్జా కాకుండా చూడాలని దళిత సంఘాల ఐక్యవేదిక కమి టీ నాయకులు కుంభాల రాజేశ్, ఎల్తూరి శంకర్‌లు కోరారు. 2017లో గత ప్రభు త్వం మూడెకరాల భూమి కేటాయించిందని గుర్తు చేశారు. కొంత మంది ఆ స్థలాన్ని ఆక్ర మిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రత్నం ఐల య్య, సబ్బని రాజ నర్సు, గోపాల్, రాజ్‌కుమార్, భూపెల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

రోడ్డుపై వ్యాపారం చేస్తే చర్యలు

బెల్లంపల్లి, ఆగస్టు 24 : రోడ్లపై వ్యాపారం చేసి ప్రజలకు ఇబ్బందుల కలిగిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీని వాసరావు హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలోని మహ్మద్‌ఖాసీం బస్తీ స్క్రాప్ దుకాణంపై మున్సిపల్ అధికారులు దాడు లు నిర్వహించారు. దుకాణ సామాగ్రీ రోడ్డు పై ఉంచడంతో ప్రజలు నానా అవస్థలు పడు తున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా రోడ్డుపై ఉన్న స్క్రాప్, ఇతర వస్తువులను మున్సిపల్ వాహనంలో కార్యాలయానికి తరలించారు.

మెరుగైన విద్యుత్ అందించడానికి చర్యలు

బెల్లంపల్లి /కన్నెపల్లి , ఆగస్టు 24 : మెరుగైన విద్యుత్‌ను అందించడా నికి విద్యుత్‌శాఖ ప్రత్యేక చర్య లు తీసుకుంటుందని మంచి ర్యాల జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్.శ్రావణ్ కుమార్ అన్నారు. 33/11 కేవీ కన్నెపల్లి సబ్‌స్టేషన్‌లో రూ.8 లక్షల 50వేల నిధులతో ఏర్పాటు చేసిన బ్రేకర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజన్ డీఈ బి రాజన్న, రూరల్ సబ్ డివిజన్ ఏడీఈ ఆర్ రామ్‌చందర్, భీమిని మండల ఏఏఈ ఏ బాపు, సబ్ ఇంజనీర్ రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

బెల్లంపల్లి, ఆగస్టు 24 : మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం భారీ వర్షం కురుస్తుండడంతో గ్రామంలోని బీసీ కాల నీలో ఒక్కసారిగా టేకు చెట్టు విరిగి పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. దీంతో విద్యుత్ తీగలు నేలపై పడ్డాయి. ఆ సమ యంలో అక్కడ జనసంచారం లేకపోవ డంతో పెను ప్రమాదం తప్పిన ట్లయింది. గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందిం చారు. సంఘటన స్థలానికి చేరుకున్న విద్యుత్ సిబ్బంది కిందపడిన తీగలను సరి చేసి విద్యుత్ పునరుద్ధరణ చేశారు.

చదువుతోనే గుర్తింపు

నస్పూర్, ఆగస్టు 24 : చదువుతోనే సమా జంలో మంచి గుర్తింపు గౌరవం వస్తుందని డీఈవో యాదయ్య శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రభుత్వం తెలంగాణ సార్వ త్రిక విద్యాపీఠం హైద్రాబాద్ ద్వారా దూర విద్య విధానంలో పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ కోర్సు 2024-25 అందిం చడం జరుగుతుందన్నారు. చదవుకోవాలను కునే వారు ఓపెన్‌స్కూల్‌లో చేరవచ్చని తెలి పారు. అక్టోబరు 3లోగా దరఖాస్తులు చేసు కోవాలని సూచించారు.

ఆర్థిక సాయం అందజేత

దండేపల్లి, ఆగస్టు 24: మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన అల్తాటి అజయ్, గంధం చరణ్ ఇటీవల గోదావరి నదిలో పడి చనిపోగా వారి కుటుంబాలకు, అలాగే కాసిపేట గ్రామానికి చెందిన ఆవుల విమల, మేదరిపేట గ్రామానికి చెందిన ఉస్మాన్‌ఖాన్ వివిధ కారణాలతో మృతిచెం దారు.వీరి కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్ ఒక్కో కుటుంబానికి రూ.5వేలు అందించారు.

జ్వరంతో ఒకరి మృతి

లక్షెట్టిపేట, ఆగస్టు 24 : మండలంలోని కొత్తూర్‌కు చెందిన సురిమిల్ల గంగారాజం (49)తీవ్ర జ్వరంతో శనివారం మృతి చెందాడు. మృతునికి నాలుగు రోజుల నుం చి తీవ్ర జ్వరం రావడంతో గ్రామంలో ఒక ఆర్‌ఎంపీకి చూపించుకున్నాడని తనకు జ్వ రం ఎక్కువగా ఉందని పట్టణంలోని దవా ఖానకు వెళ్లాలని సదరు ఆర్‌ఎంపీ చెప్పడం తో శనివారం ఉదయం కుటుంబ సభ్యులు ఆటోలో లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకురాగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య, తల్లి ఉన్నారు. ఏలాంటి జ్వరంతో చనిపోయాడో తమకేమి తెలియదని కుటుం బ సభ్యులు చెబుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒకరి మృతి

లక్షెట్టిపేట, ఆగస్టు 24 : మండలంలోని కొత్తూర్ గ్రామ శివారులోని నిర్మల్ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని వాహనం ఢీకొని దండేపల్లికి చెందిన అల్వాల కోటయ్య(55)అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ సతీష్ తెలిపాడు. మృతుని అన్న అల్వాల రాజన్న ఫిర్యాదు మేరకు లక్షెట్టిపేట ఎస్ఐ-2 రామయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నాడు.

వర్షానికి కూలిన ఇంటి గోడ

కన్నెపల్లి, ఆగస్టు 24 : మండల కేంద్రంలోని నాయకపుగూడకు చెందిన గోస్కుల బాపు ఇంటి గోడ శనివారం కూలిపోయింది. రెం డు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోడలు నానిపోయి ఒక్కసారిగా ఇంటి గోడ కూ లింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేక పోవడంతో ప్రమాదం తప్పింది. నష్ట పరిహా రం అందించాలని బాధితుడు కోరాడు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సిర్పూర్(టీ), ఆగస్టు 24 : మండలంలోని పారిగాం శివారులోని పెన్‌గంగా నదీ సమీ పంలోని గుర్తు తెలియని మృతదేహం లభ్య మైనట్లు సిర్పూర్(టీ) ఎస్ఐ కమాలాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకా రం..పెన్‌గంగా నదీ ప్రవాహానికి కొట్టుకు వచ్చి పారిగాం శివారులో ఒక మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు సంఘటనా స్థలా నికి వెళ్ళి పరిశీలించగా, మృతుడి చేయిపై పాము గుర్తు ఉండి, సందీప్ పేరు రాసి ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 24: మంచి ర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జాఫర్‌నగర్‌కు చెందిన ఎస్‌కే మహ్మద్ (50) మృతి చెందినట్లు ఎస్ఐ సనత్ రెడ్డి తెలిపా రు. ఎస్ఐ, కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం మహ్మద్ మానసిక పరి స్థితి భాగా లేదని గతంలో ఓ చికెన్ సెంటర్లో పని చేసే వాడని ప్రస్తుతం ప్లాస్టిగ్ డబ్బులు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలి పారు. ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో నడు చుకుంటూ వెలుతుండగా వెనుకాల నుంచి గుర్తు తెలియని ద్విచక్ర వాహనం వచ్చి ఢీ కొట్టి పారిపోయినట్లు పేర్కొన్నారు. స్థాని కులు వెంటనే ప్రైవేటు అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలిం చగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సరండి లో వైద్యశిరం

వాంకిడి, ఆగస్టు 24 : మండలంలోని సరం డి గ్రామంలో శనివారం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. హెచ్ఈవో రవిదాస్ సీజనల్ వ్యాధు ల వ్యాప్తి, వ్యక్తిగత పరిశుభ్రతపై తీసుకో వా ల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

వ్యవసాయాధికారి కిరణ్మయికి సన్మానం

తాండూర్, ఆగస్టు 24 : తాండూర్ మండల వ్యవసాయాధి కారి కిరణ్మయి తాండూర్ మండలం నుంచి మందమర్రికి బదిలీ కావడం బాదాకరమని తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్, అధికారులు, నాయకులు, రైతులు అన్నారు. శనివారం కొత్తపల్లి రైతువేదికలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో కిరణ్మయిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కిరణ్మయిని సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

రాజీయే రాజమార్గం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఆగస్టు 24 : లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారమ య్యేలా కృషి చేయాలని జిల్లా జడ్జి ఎం. వీ రమేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వచ్చే నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను రద్దు చేసి అదే నెల 28న నిర్వహించే తేదీ మార్పుపై సమావేశం నిర్వ హించారు. కక్షిదారులకి లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించి, రాజీ కుదిరే కేసులను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, సీఐలు, తదితరులు పాల్గొన్నారు. అనం తరం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జడ్జితో పాటు న్యాయవా దులు, పోలీసులకు రాఖీలు కట్టారు.

సరండి గ్రామంలో వైద్యశిరం

వాంకిడి, ఆగస్టు 24 : మండలంలోని సరండి గ్రామంలో శని వారం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా హెచ్ఈవో రవిదాస్ సీజనల్ వ్యాధుల వ్యాప్తి, వ్యక్తిగత పరి శుభ్రత వంటి అంశాలపై తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. ఇంటి పరిసర ప్రాతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఎం ఎల్‌హెచ్‌పీ, ఆశ కార్యకర్తల పాల్గొన్నారు.

'108'లో ప్రసవం

జైనూర్, ఆగస్టు 24: జైనూర్ మండలంలోని పట్నాపూర్ గ్రామానికి చెంది న వైశాలిబాయికి శుక్రవారం సాయంత్రం పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌లో ఉట్నూర్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్య లోనే మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం వారిని ఉట్నూర్‌కు తరలించా రు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది సీహెచ్. రవి, పైలట్ కే.సాయినాథ్ తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

జైనూర్, ఆగస్టు 24 : బాల బాలికలకు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్ యువరాజ్ సూచించారు. జైనూర్‌లోని ప్రభుత్వ కళాశాలలో శనివారం బాల బాలికలకు చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అసిస్టెంట్ లీగల్ హెడ్ కౌన్సిల్ అంజలి దేవి, సీఐ ఏలుపుల రమేష్, ఎస్ఐ డోలకాసి సాగర్, కళాశాల అధ్యాప కులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి

నస్పూర్, ఆగస్టు 24 : వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మంచిర్యాలోని కార్యాలయంలో వసతి గృహాల సం క్షేమాధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ జిల్లాలోని 17 ప్రీమెట్రిక్ హాస్టళ్లు, 8 పోస్టుమెట్రిక్ హాస్టళ్ల లోని విద్యార్థుల ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు.

నిరంతర కఠోర శ్రమతో ప్రిపేర్ అవ్వాలి

బెల్లంపల్లి, ఆగస్టు 24 : నిరంతరం కఠోర శ్రమతో పోటీ పరీక్ష లకు ప్రిపేర్ అవ్వాలని పోటీ పరీక్షల విశ్లేషకుడు, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. శనివారం బెల్లంపల్లి కాళోజీ శాఖ గ్రంధాలయంలో నిర్వహించిన పోటీ పరీక్షల అవగాహన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంధాలయా ధికారి ఉప్పుగోపీ, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నస్పూర్, ఆగస్టు 24: డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ పూర్తి చేయా లనుకున్న అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖా స్తులు చేసుకోవాలని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ డా.వంగా చక్రపాణి, అంబేద్కర్ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ నరేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ డిగ్రీ చేసేందుకు ఇంటర్, ఓపెన్ ఇనర్, ఐటీఐ, ఏదైనా డిప్లమ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఓపెన్ డిగ్రీ ద్వారా బీఏ బీకాం, బీఎస్సీ, బీజడ్‌సీ, బీకాం (జీ). బీ కాం (సీవో) కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరాలు మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబే ద్కర్ స్టడీ సెంటర్లో సంప్రదించాలని కోరారు. నంబ ర్లకు 738 2929719, 7780708354 సంప్రదిం చాలన్నారు.

మహిళ ప్రాణాలను కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బంది

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 24: పాత మంచిర్యాల రాళ్లవాగు బ్రిడ్జి వద్ద పాత మంచిర్యాలకు చెందిన ఆకు తోట లక్ష్మి అనే మహిళ బ్రిడ్జి ఎక్కి అత్మహత్యాయ త్నం కు పాల్పడుతుండగా బ్లూకోల్ట్ సిబ్బంది కాపాడి నట్లు మంచిర్యాల సీఐ బన్సీలాల్ తెలిపారు. వెంటనే పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకవెళ్లి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి భర్తను పిలిపించి, మందలించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వివరించారు. లక్ష్మి కుటుంబ కలహాలతో అత్మహత్యాయత్నానికి పాల్పడిందని పేర్కొన్నారు.

ఐటీఐ ప్రిన్సిపాల్‌గా రాములు

జన్నారం, ఆగస్టు 24 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్‌గా బండి రాములు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అదిలాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ కావడంతో అయన స్థానంలో రాములు స్టాఫ్ అందరి సమక్షంలో బాధ్యతలను స్వీకిరించాంగా వారు ప్రిన్సిపాల్ రాములను శాలువకప్పి సత్కరించారు.

ఉపాధ్యాయుడి ఔదార్యం

దండేపల్లి, ఆగస్టు 24 : మండలంలోని కాసిపేట గ్రామంలో ఇటీవల భర్త చేతిలో హత్యకు గురైన ఆవుల విమల పిల్లలకు స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వకుళ వేణుగోపాల్ గౌడ్ రూ.5వేలు అందించి ఔదార్యం చాటుకున్నాడు. చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకొని, తండ్రి జైలు పాలు కావడం తో అనాథలైన ముగ్గురు చిన్నారులకు హెచ్ఎం అండగా నిలిచాడు. చిన్నారులకు ధైర్యం అందించి, భవిష్య త్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చా డు.ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

బెల్లంపల్లి, ఆగస్టు 24 : పట్టణంలోని అంబేద్కర్ భవ న్‌కు కేటాయించిన స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. భవన నిర్మాణం పనులు మధ్యలో ఆపివేయడంతో పలు వురు ఆక్రమిస్తున్నారని వినతిపత్రంలో ఆరోపిం చారు. కార్యక్రమంలో నాయకులు కుంభాల రాజేష్, సబ్బని రాజనర్సు, దుర్గం గోపాల్, రత్నం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, RAJANI NAJMA BANU (Old Name) W/o. SALEEM KABEERUDDIN RAJANI R/o H.No. 4-3-18/45/2, Opp : B Ramulu Complex, Gunj Road, Adilabad. Is Here By Declare That Change My Name As "RAJANI NAJAMA BANU" (New Name) Holding Pass port No M6117801, Dt: 10-2-2015 to 09-02-2025 Issued At Hyderabad,Hence Declared.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677